# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 10 మే, 2024 | పేజీలు : 07


## దేశ ప్రధాని మోడీని కలిసిన అశోక్ రెడ్డి

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 20 సంవత్సరాల భారతీయ జనతా పార్టీ సుదీర్ఘ ప్రయాణంలో తన జీవితంలో మరిచిపోలేని ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం వేములవాడ రాజరాజేశ్వర సన్నిధిలో జరిగిన బహిరంగ సభ హెలిపాడ్ రిసివింగ్ వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీని కలవడం నిజంగా నా అదృష్టమని అన్నారు.



# ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలి

### ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరిగేలా డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల డిఆర్‌సి బృందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జహీరాబాద్ ,మెదక్ పార్లమెంటు నోడల్ అధికారులు సెక్టర్ అధికారులు డిఆర్ సి బృందాల అధికారులకు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాల ఏర్పాటు చేయాలని వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని ఓటర్లు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక వసతులు అన్ని ఉండేలా చూడాలని ,వీల్ చైర్లు చల్లటి తాగునీరు కూలర్స్ ,షామియానా కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో నీడ కోసం షెడ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఒక్క ఓటరు కూడా ఎండలో నిలబడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. క్యూలైన్ వెంట షెడ్ లను ,మంచినీళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్థించాల్సిన విధులు ,భాద్యతలు పరిశీలించాల్సిన విషయాలపై క్షుణ్ణంఆ అవగాన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ ,నిబందనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు ,డిస్ట్రిబ్యూషణ్ రిసెప్షన్ సెంటర్లలలో చేయాల్సిన ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని డిఆర్‌సీ కేంద్రాలలో ఏలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యాషన్ ,రిసెప్షన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర టీంలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రీసైడింగ్ అధికారులకు అందిచాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్‌ను చెక్ లిస్ట్ తో సహా ముందుగా సిద్దం చేసుకోవాలన్నారు. డిస్ట్రీబూష్యన్ ,రిసెప్షన్ సెంటర్లకు సిబ్బందికి కౌంటర్లు ఏ విధంగా ఉండాలన్న దానిపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ఆయా అధికారులు ఇచ్చిన సూచనలు విధిగా పాటించాలని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో సెక్టరీ వారిగా ఈవీఎం పోల్ మెటీరయల్ పంఫిణి చేయాలని రిసెప్షన్ సెంటర్లలో కౌంటర్ వారిగా తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక వసతులు అన్ని ఉండేలా చూడాలని చల్లటి తాగునీరు, కూలర్స్ షామియాన కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు పోలింగ్ బృందాలకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని డి ఆర్‌సి సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని సూచించారు జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ 12 నాడు పోలీస్ రూట్ ఆఫీసర్స్ పోలీస్ సిబ్బంది ఉదయాన్నే రిపోర్ట్ చేస్తారని పోలీస్ అధికారులు ఎన్నికల అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పిరిధిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ మాదురి, డిఆర్ఓ పద్మజా రాణి, ఎన్నికల నోడల్ అధికారులు ఏ.ఆర్ ఓలు సెక్టర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### పార్లమెంటు ఎన్నికలను
# పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ జిల్లా లోని పోలీస్ అధికారులు సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్లో వారిగా , క్రిటికల్, ఎల్డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్ లో తీసుకుంటున్నటువంటి భద్రత చర్యల గురించి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ యస్‌హెచ్‌ఓ లు తమ ఏరియాలో గల క్రిటికల్, మావో ప్రభావిత పోలింగ్ స్టేషన్ లను ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. పోలింగ్ డే కు ముందు రోజు 48 గంటల పాటు తమ తమ ఏరియాలలో గల వైన్ షాప్స్, క్లోజ్ చేయించాలని, ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటు హక్కు లేని స్థానికేతరులు, ఎన్నికలు జరిగే నియోజకవర్గం లో ఉండడానికి వీలు లేదని, అందుకుగాను తమ ఏరియాలో గల లాడ్జీలను చెక్ చేయాలని సూచించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పి అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఒ. లకు, సిఐలకు సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గల పోలింగ్ కేంద్రాలకు స్పెషల్ పార్టీ మరియు గ్రేహౌండ్స్ దళాల ద్వారా ఏరియా డామినేషన్ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### ఇసుక అక్రమ దందాపై
# అధికారుల తనిఖీలు



### వెలుగు చూస్తున్న అనేక అక్రమాలు
### ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ఏటూరు నాగారం మండలంలోని మానసపల్లి ఇసుక క్వారీనుండి నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పగలు తేడా లేకుండా తమ ఇష్టానుసారంగా కాంట్రాక్టర్లు టిఎస్ఎండి అధికారులు కుమ్మక్కై నిబంధనల ప్రకారం రెండు నుంచి మూడు మీటర్ల లోతు తవ్వకాలు జరపాల్సి ఉన్నప్పటికీ అధికారులు కాసులకు కక్కుర్తి పడి, తమను అడిగే వారు లేకపోవడంతో 15 మీటర్ల లోతు లో క్రమంగా తవ్వకాలు జరిపి ఇసుకను తరలించారు. ఇసుక క్వారీలోనే ఏసీ కారులో ఇసుకసురులు తిష్ట వేసి డ్రైవర్ల వద్ద నుండి బలవంతంగా పాలు 3500 వసూలు చేసి లారీ లొ ఇసుక నింపుతున్నారు. ఇట్టి విషయం సాక్షాదారాలతో ప్రజా పక్షం మినీ ఎడిషన్ లో ప్రచురించడంతో స్పందించిన అధికారిక యంత్రాంగం గురువారం ఆకస్మాత్తుగా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ రీజినల్ ఎస్పీ బాలకోటి ఆధ్వర్యంలో తమ బృందం తనిఖీలు నిర్వహించారు. ముందుగా క్వారీలొ టిఎస్ఎండి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఇసుక క్వారీలో జరిపిన తవ్వకాలను లోతు హద్దులను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారుల సాక్షిగా ఆనేక అక్రమాలు వేలుగు చూసాయి. దావరి నది పరివాహక ప్రాంతంలో విచ్చలవిడిగా అక్రమ తవ్వకాలు జరపడంతో పర్యావరణ వ్యవస్థకు, విలువైన జీవవైవిద్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుంది.ఇరిగేషన్ అధికారుల అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా నది గర్భంలో ఇసుక తవ్వకాలు జరపడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. విజిలెన్స్ అధికారుల నివేదిక ఆధారంగా ఇసుక అక్రమ తవ్వకాలు జరిపిన అధికారులపై క్వారీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ని ప్రజలు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

# కాంగ్రెస్‌తోనే సామాన్య పేదలవర్గాలకు న్యాయం



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: ఈనెల 13న జరిగే పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతోనే దేశంలోని సామాన్య, పేద వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో అంబేద్కర్ సంఘం నాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఎస్‌సి ఎస్‌టి కార్పోరేషన్ల ద్వారా రుణాలు అందించి పేద వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ కృషి చేసిందన్నారు. భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పదేళ్ల అధికా రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే సామాన్య, పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఆందోళన వ్యక్తంచేసారు. తెలం గాణ రాష్ట్రంలో 17 ఎంపి సీట్లల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలి పించాలని అంబేద్కర్ సంఘం పక్షాన విజ్ఞప్తి చేసారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల వినోద్, బొల్లంపెల్లి ప్రకాష్, బుసుమల్ల రాజు, గంగారపు రవి, వేముల జగదీష్, గిరిమల్ల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బందెల సాంబయ్య ఇటీ వల ఏటూరునాగారం మండలంలో జీడివాగు వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడం జరి గింది. వారికి ఇద్దరు పిల్లలు ఉండడానికి ఇల్లు కూడా లేదు నిరుపేద కుటుంబం అని విషయం తెలుసుకొని, శ్రీ లక్ష్మీనరసింహ దత్తసేన సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏదు నూతుల ఈశ్వర్ చంద్ ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు వంశీ కృష్ణ గురువారం రోజున మృతుడు సాంబయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబా సభ్యు లను పరామర్శించి 50 కేజీల బియ్యం, నిత్యవ సర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎస్తేరు రాణి, కర్రి రమేష్, జై భీమ్ రామ్మోహన్ పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాళేశ్వరంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచా రాన్ని ముమ్మరం చేశారు. రాష్ట్రంలో అమలవు తున్న 5 గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫ స్టోలో హామీ అంశాలను వివరిస్తూ,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గ్రామంలోని ఇంటింటా ప్రచా రంతో పాటు ఇసుక క్వారీలు,ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ రేవెళ్లి మమత నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ, మండల మహిళా అధ్యక్షురాలు బండెల సత్తెమ్మ, మండల ప్రధాన కార్యదర్శి కామిడి లక్ష్మీ, మండల కోశాధికారి గండెసిరి సత్యనారా యణ,గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మన్, నాయకులు మాచర్ల సారయ్య, గండె సిరి మధుసూదన్, షేక్ జాని, యువజన నాయ కులు, కార్యకర్తలు పాల్గొంటున్నారు.

## ప్రజలు 108 అత్యవసర సేవలు వినియోగించుకోండి



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమ దేవరపల్లి మండలం ములుకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా 108 ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ పాల్గొని మాట్లాడారు. ఆశావర్కర్లు గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన 102 అంబులెన్స్‌లను ఉపయో గించుకోవాలని సూచించారు. గర్భిణీలకు అత్యవసర వైద్య సహాయం ఏర్పడితే 108 అంబులెన్స్‌లు వినియో గించుకోలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తులకు ప్రత్యేక ప్రథమ చికిత్స అందించి 108లో సమీప ఆసుపత్రికి తర లించాలన్నారు. మండలంలో 108 అంబులెన్స్, 102 వాహనం ఎప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్ఇఒ రాజేశ్వర్ రెడ్డి, హెచ్‌వివిఎస్ రాజయ్య, రత్నభారతి, 108 జిల్లా అధికారి లక్ష్మణ్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్, పైలెట్ పవన్, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఎంపిగా సుధీరకుమార్‌ను గెలిపించాలి



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : వరంగల్ నగరంలోని 2వ డివిజన్లో వరంగల్ పార్లమెంటు అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షులు, వరంగల్ పశ్చిమ మాజీ ఎంఎల్‌ఏ వినయ భాస్కర్, సమన్వయ కమిటి సభ్యులు వర్దన్నపేట ఇంచార్జీ ఎల్. వాసుదేవరెడ్డి, లలిత యాదవ్ ఆదేశాల మేరకు గుండ్లసింగారంలో కారు గుర్తు కు ఓటు వేయా లని కరపత్రాలు పంచుతూ పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ డివి జన్ కార్పోరేటర్ రవి నాయక్, ఏఎంసి డైరెక్టర్ గనిపాక విజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు జన్ను రాజు,యూత్ అధ్యక్షులు గాదె శివకుమార్, సీనియర్ నాయకులు గాదె మొగిలి,మాదాసి కళ్యాణ్, క్రాంతి కుమార్, ఎస్‌డి ఖలీల్‌రాజు నాయక్, భాస్కర్ , బ్రహ్మా చారి,మోహన్, వెంకటేష్, బూత్ కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ టిపిజెఎసి కరపత్రాల పంపిణీ



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : నరేంద్ర మోడీకి ఓటెం దుకు వేయాలనే 30 రకాల ప్రశ్నలతో కూడిన కరపత్రా లను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసి ఆధ్వర్యంలో గురువారం హన్మకొండలోని గోపాల్‌పూర్, కోమటిపల్లి, దేవన్నపేట ప్రంతాలలో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో దేశంలో మోడీ చేసిన అన్ని రకాల విధ్వంసాలను, ప్రజలకు జరిగిన నష్టాలను, విస్మరించిన హామీలను ఆ కర పత్రంలో గుర్తు చేస్తూ ప్రజలకు వివరించారు. వాడవాడలా ప్రజ లకు మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా టిపిజెఏసి కో కన్వీ నర్ బి. రమాదేవి మాట్లాడుతూ మోడీకి ఓటెందుకు వేయాలనే 30 రకాల ప్రశ్నలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి ప్రజలను చైతన్య పరిచినట్లు చెప్పారు రానున్న ఎన్నికలలో బీజేపిని ప్రజలు గద్దె దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎంఎస్ కన్వీ నర్ జె.కళ,నాయకురాలు అనిత,కుమార స్వామి, పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు. టిపిజేఏసి కర పత్రాలను దేవన్నపేటలో ఆవిష్కరించారు

## బిఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేస్తే భవిష్యత్ అంధకారమే



ప్రజాపక్షం/సంగెం: బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేస్తే భవిష్యత్ అంధకారమే అని.. కాంగ్రెస్ వల్లే అభివృద్ధి సాధ్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నారు. గురువారం మండలం లోని ఎల్గూర్ రంగంపేట, సంగెం, చింతలపల్లి ఎంపీ టీసీ పరిధిలోని గ్రామాల్లో వరంగల్ పార్లమెంటు బూత్ స్థాయి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ముఖ్యఅతిథిలుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర నాయ కులు గన్నోజు శ్రీనివాసచారి, రమణానాయక్ మాట్లా డుతూ.. పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయి మోసం చేశారన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అండ ఉంటుందని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ప్రజాపక్షం/కమలాపూర్: 65 నుంచి 70 సంవత్స రాల వయస్సు గల ఒక మగ వ్యక్తి మృతదేహం మండలంలోని దేశరాజు పల్లి గ్రామ శివారులో కుళ్ళిన స్థితిలో ఉంది. అట్టి వ్యక్తికి తెల్లని గడ్డం, తెల్లని తల వెంట్రుకలు ఉన్నవి. శవం పక్కనే గులాబీ రంగు చెప్పులు(ఆడవారు ధరించేవి), నీలి రంగు షర్టు, నీలి తెలుపు రంగు గీతలు గల టవల్ ఉన్నవి. ఆ వ్యక్తి యొక్క శవం ను ఎంజీఎం ఆసుపత్రి మార్చురీ గది వరంగల్ నందు భద్రపరచినట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు. ఈ వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసిన వారు కమలాపూర్ పోలీస్ వారి ఫోన్ నెంబర్లు: 8712685125, 8712685249, 8712685014 లకు సమా చారం ఇవ్వగలరని సిఐ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నాయకులు తరలి రావాలి



ప్రజాపక్షం/చిట్యాల: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్య ర్యంలో (నేడు) అనగా శుక్రవారం చిట్యాల ముఖ్య కూడలిలో ఉదయం 10 గంటలకు వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, భూపాల పల్లి ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు లతో కార్నర్ మీటింగ్ ఉంటుంది కాబట్టి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో కార్నర్ మీటింగ్ కు హాజరుకావాలని గూట్ల తిరుపతి తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్‌ను పరామర్శం



ప్రజాపక్షం/గణపురం: కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ ను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పరామర్శించారు. మల్లికా ర్జున్ గౌడ్ సతీమణి మామిండ్ల లీల బుధవారం అకాల మృతి చెందడంతో ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

## కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు): మహబూబాబాద్ పార్ల మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గం వెంకటాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, వెకంటాపురం కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు చిడం సాంబశివరావులు గురువారం పాత్రపురం గ్రామ పంచాయతీలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కేంద్రం లోని ఫాసిస్ట్ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, రెండు పార్టీలు కలిసి దేశం, రాష్ట్రంలో ప్రజల మధ్య ద్వేషాన్ని రగిలించి దేశాన్ని మతాల వారిగా, కులాల వారిగా, ప్రాంతాల వారిగా విభజించి పరిపాలిని కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటు పైశాచిక ఆనందాన్ని పొందుతు న్నాయని తెలిపారు. కుటుంబ, నియంతృత్వ పాలన కెసిఆర్‌ను ఇంటికి సాగనంపిందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే తెలంగాణలో ప్రతి ఎంపి సీట్ గెలవాలని, దానిలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అందరివాడు, అందరికి ఎల్ల వేళలా అందుబాటులో ఉండే పోరిక బలరాంనాయక్ అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రపురం ఉప సర్పంచ్ బొల్లె మల్లికార్జున్‌రావు, వార్డు సభ్యులు కొప్పుల వెంకటేశ్వర్లు, దూడ సురేష్‌రెడ్డి, బేతి బాలు, గంగబోయిన చిరంజీవి, కొప్పుల గంగయ్య, అందుర్తి రవి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ వార్డు సభ్యులు



**ప్రజాపక్షం/కేసముద్రం:** మండలంలోని నారాయణపురం గ్రామ మాజీ వార్డు సభ్యులు భూక్య సోమ్లా నాయక్ గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఊకంటి సారంగరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దురుసోజు ప్రతాప చారి, సొంటి రెడ్డి రంగారెడ్డి, బానోత్ కీమా, ధరావత్ రవీందర్, భూక్య రవి, గూగులోత్ వీరన్న, దరావత్ లాలు, మిర్యాల యాకుబ్ రెడ్డి, గంట నర్సింహ రెడ్డి, బొబ్బల వెంకట్ రెడ్డి, రూపి రెడ్డి అశోక్ రెడ్డి, సంది సంజీవ రెడ్డి, బగుష, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశవాదుల వలసలతో బిఆర్ఎస్‌కు ముప్పు లేదు



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** అవకాశవాదుల వలసలతో బిఆర్ఎస్‌కు ముప్పు లేదని వెంకటాపూర్ బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మునిగంటి నరేంద్రచారి అన్నారు. మండల ఎంపిపి బుర్ర రజిత సమ్మయ్యగౌడ్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై వెంకటాపూర్ బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మునిగంటి నరేంద్రచారి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం అధికార పదవులు అనుభవించిన ఎంపిపి సభబు కాదని విమర్శించారు. రామానుజాపురంలో గ్రామస్థాయి కార్యకర్తగా ఉన్న వ్యక్తులను మండల, జిల్లా, స్థాయి నాయకులను తయారుచేసిన కన్నతల్లి లాంటి లాంటి పార్టీని వీడడం తీవ్రద్రోహమని అన్నారు. పార్టీలు మారే నాయకులకు రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. వలసలను ప్రోత్సహించి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కొనుగోలు చేసే కాంగ్రెస్ పార్టీ విధానాలు మార్చుకోవాలని నరేంద్రచారి హితవు పలికారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన నాడు బిఆర్ఎస్ పార్టీకి శ్రీ రామరక్ష అన్నారు. రామంజపూర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు నిరుత్సాహ పడవద్దని అన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రజలకు సేవ చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలకు ఇచ్చే ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాల్లో 5 ఇప్పటికీ అమలు చేశామని, పంద్రాగస్టు నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షేత్కర్ నీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు , జైపాల్, సంజీవరెడ్డి, దుర్గేష్ వెంకట్,

### ప్రైవేట్ ఆస్పత్రులల్లో

# ‘సి’ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రైవేటు ఆసుప త్రుల్లో సి సెక్షన్లుత గ్గించాలని, సాధారణ కాన్పులు జరిపించా లని ప్రతినెల సి సెక్షన్ ఆడిట్ రిపోర్ట్స్ అందచేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ఎంటిపి, గర్భసంచి తొలగించిన వారి వివరములు ప్రతి నెల ఆఫీసులో ఇవ్వాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట రీత్యా నేరమని, ఎవరైనా ఉల్లంఘన చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఎలాంటి ఆసుపత్రులు గాని క్లినిక్స్ కానీ నిర్వహించకూడదని, అలాంటి వారికి పదివేల నుండి రెండు లక్షల వరకు జరిమానా విధించబడుతుందని, అలాగే చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. ప్రతి నెల ప్రసవాలు, గర్భిణీల వివరాలను హెచ్‌ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ఇస్తున్నటువంటి సర్వీసెస్ ని గవర్నమెంట్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. డెంగ్యూ జ్వరం నిర్ధారణ ఎలీషా టెస్ట్ ద్వారా చేయాలని, రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తుల వివరాలు హెచ్‌ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పిఓ ఎంసీ హెచ్ డాక్టర్ శ్రీదేవి, పిఓ డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి కే.శ్రీదేవి, పాల్గొనారు.

## బలరాం నాయక్‌ను గెలిపించండి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** సిపిఐ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోరుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22,27 వార్డులలో సిపిఐ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మానుకోట అభివృద్ధికి ఏనాడు నిధులు కేటాయించని, గతంలో సీతారాం నాయక్ నేడు మాలోత్ కవితలను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. విభజన హామీలైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కోసం పార్లమెంటులో ప్రజాక్షేత్రంలో ఏనాడు గొంతెత్తని సీతారాం నాయక్ మాలోత్ కవితలకు ఎందుకు ఓటెయ్యాలన్నారు. గత 10 ఏండ్ల లో బిజెపి, టిఆర్ఎస్ లో విభజన హామీలు పట్టించుకోలేదని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో సిపిఐ మద్దతుతో బీఆర్ఎస్ కేసిఆర్ కు బుద్ధి చెప్పారని, పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ మద్దతుతో బిజెపి మోడీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మానుకోట మున్సిపాలిటీకి నిధులు కేటాయించని గత ప్రస్తుత ఎంపీలైనా సీతారాం నాయక్ మాలోత్ కవితలను మానుకోట ప్రజలు ఓడించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా 22 ,27 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, మహమూద్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, మేక వెంకటేష్, హర్షవర్ధన్, దుర్గాప్రసాద్, శ్యాంప్రసాద్, వికాస్, యాక్యా నాయక్, రమేష్ హనుమ, వెంకటమ్మ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే మండలం అభివృద్ధి జరిగింది



**ప్రజాపక్షం/గార:** కేంద్రం లో రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే మండలంలో అభివృద్ధి జరింగిందని జెడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మి అన్నారు. మహబుబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరికే బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ మండల పరిదిలోని మర్రిగూడెం,బుద్దారం పంచాయతీలలోని కంసలి తండా,వెంకటాపురం గ్రామం,సరిహద్దుతండా గ్రామంలో సిపిఐ సిపిఎం పార్టీలతో కలిసి గురువారం జెడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మన ప్రాంతం అబివృద్ధి చెందాలంటే కేంద్రంలో కూడా కాంగ్రేస్ పార్టినే రావాలని అన్నారు. గార్ల పాకాల ఏటిపై హై లెవల్ వంతెన నిర్మాణం,బయ్యారం హుక్కు పరిశ్రమ ఏర్పాటుకు కాంగ్రేస్ పార్టి కట్టుబడి ఉందని తెలిపారు. ఇండియా కూటమి బలపరచిన కాంగ్రేస్ అభ్యర్ధి బలరాం నాయక్‌ను 2 లక్షల మెజారితో గేలించుకోవాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఎం నాయకులు ఇస్లావత్ రాము, కాంగ్రేస్ నాయకులు రావుజీ, భుక్య బద్రు, భూక్య అశోక్ , బానోత్ మల్లిబాబు ,బానోత్ బిక్కు, భూక్య రాంమ్ సింగ్ ,భూక్య అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## అధికారం కావాలి...మరి అభివృద్ధి ఏది?

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** దాదాపు 15 నుండి 20 సంవత్సరాల నుండి ఏ పార్టీ ఫామ్‌లో ఉంటే ఆ పార్టీలో చేరుతున్నారు రాజకీయ నాయకులు ఎంపిగా గెలిచిన అనంతరం ఓటర్లను మరిచిపోతున్నారు. అభివృద్ధిని మరిచిపోతున్నారని జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. ప్రజలను మోసం చేస్తున్నారని కానీ అభివృద్ధి ఇంత వరకు ఏమి జరగలేదని ఎంపిలు ఎన్నికల సమయంలో ప్రజలకు కనబడుతారు కానీ అభివృద్ధి కొరకు ఎలాంటి నిధులు లేకుండా గ్రామాల అభివృద్ధి కూడా చేయకుండానే ఉంటారు. పార్టీలు మారక ముందు ఒక పార్టీని విమర్శిస్తూ ఉంటారు కానీ రాజకీయ నాయకులు విమర్శించిన పార్టీలోకి మరల సీటు ఇవ్వగానే అదే పార్టీలో చేరుతారు. ఇది ఎక్కడి రాజకీయం ప్రజలను మోసం చేసిన పదవుల కొరకు పార్టీ మారుడా అని ప్రజలకు ప్రశ్నగా మారిందని సమాచారం. ఏ పార్టీ నాయకుడైన పదవుల కొరకు వారి స్వార్థం కొరకు అధికారంలోకి వస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద కుటుంబాలను మరిచిపోయి వారి స్వంత ప్రలోభాలకు పాటుపడతారు కానీ ఓటు వేసి గెలిపించిన ప్రజలను మాత్రం చూడరని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్టీలో విమర్శించే నాయకులే విమర్శించే పార్టీలో చేరి ఇంకో పార్టీని విమర్శిస్తూ ప్రచారం చేస్తున్నారు. అది జిల్లా ప్రజలకు అందరికి తెలిసిన విషయమే కానీ ప్రతి ఒక్క ఓటరు ఓటు ఎవరికి ఒకరికి వేయాల్సింది అందువలన సరైన నాయకుడు లేకపోవడం వలన గెలిచిన నాయకులు మాత్రం అభివృద్ధి చేయడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఎంపిగా గెలిచిన అభ్యర్థి గ్రామాల అభివృద్ధి కొరకు స్వంత ప్రలోభాలకు పాటుపడకుండా న్యాయమైన రీతిలో అభివృద్ధి చేయాలని ములుగు జిల్లా ప్రజలు అంటున్నారు.

## బిఆర్ఎస్ తోనే పేదలకు న్యాయం



**ప్రజాపక్షం/ఖానాపురంః** బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించే గొంతు ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్యలు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమలు కానీ హామీలను చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లోపే పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి, దొంగ హామీల కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మౌలానా, మంగళవారిపేట గ్రామ మాజీ సర్పంచ్ లావుడ్య రమేష్, సొసైటీ డైరెక్టర్ భూషనబోయిన రాజు, గ్రామపార్టీ అధ్యక్షులు ఫైండ్ల యాదగిరి, నాయకులు మురళి, బాబు, పాల్గొన్నారు.

## ఓటుహక్కు ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ఎర్రబోయిన రాజశేఖర్‌లు అన్నారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, బస్టాండ ఆవరణలో ఓటింగ్ శాతాన్ని పెంచే ఓటరు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు ఆబోతు రాజు, నాగెల్లి సారంగం, కాసుల వెంకటాచారి, పాల్గొన్నారు.

## బిజెపిలో కొనసాగుతున్న చేరికలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన వార్డు సభ్యులు టిఆర్ఎస్ నాయకులు యువకులు, జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో, మెదక్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు చేతుల మీదుగా బిజెపి కండువా కప్పి పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది. పార్టీలోకి చేరిన వారిలో మావురం రామచంద్రం, వార్డు సభ్యులు తాడెం తిరుపతి, రంగారి స్వామి జంగిటి శశి కుమార్,కొలుకూరి శ్రావణ్ రెడ్డి,వెల్దుర్తి భాస్కర్ గౌడ్, బూరుగుపల్లి రాజు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధరాం రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పంజా బాబు వార్డ్ మెంబర్ ఆముదరాజు, జాల పోచయ్య, గెరిగంటి బాబు, జిపి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/రేగోడు :** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సురేష్ కుమార్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గురువారం రేగోడు లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారెంటీలు త్వరలోనే అమలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



**ప్రజాపక్షం/రేగోడు:** టిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గెలిపించాలంటూ గురువారం రేగోడులో ఎన్టిటి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టిఆర్ఎస్ నాయకులు రాయచోటి సుభాష్, గొల్ల కృష్ణ యాదవ్, నర్సింలు, రాజు, తదితరులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం




**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రపంచ రెడ్‌క్రాస్, అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం హనుమకొండ రెడ్ క్రాస్ భవన్‌లో గురువారం రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి రెడ్‌క్రాస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ఫౌండర్ 'జీన్ హెన్రీ డ్యూనాంట్' చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనంట్ జన్మదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మే 8న ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఈ సంవత్సరం థీమ్ కిపింగ్ హ్యూమానిటీ అలైవ్ గురించి వివరించారు. తలసీమియా బాధితులకు పాలకవర్గం పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడిడ వైస్ ఛైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇవి శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరీ వేణుగోపాల్, డాక్టర్ ఎం. శేషుమాదవ్, డాక్టర్ సిహెచ్ సంధ్యా రాణి, చెన్నమనేని జయశ్రీ, రెడ్‌క్రాస్ డాక్టర్లు డా.జె.కిషన్ రావు, డా.టి.మదన్‌మోహన్ రావు. డా. మొహమ్మద్ తహార్ మసూద్, రెడ్‌క్రాస్ సిబ్బంది, జీవితకాల సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు తప్పకతమ ఓటు హక్కును వినియోగించుకోవాలి




**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మోడల్ ఆఫీసర్, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇ.జొన్నా గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటిలో పట్టణ ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ప్రజలు తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకొని, ఓటును వినియోగించుకునేలా ఇతరులకు అవగాహన కల్పించాలని వారిని కోరారు. సందర్భంగా అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో స్వేప్ మేనేజర్ కిరణ్, రిసోర్స్ పర్సన్స్ మ్యూనిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.గఫోటో

## బ్యాంకు మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి అన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 18.08.2023 రోజున సమాచారం హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసినప్పటికీ తనకు ఇంతవరకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. తాను సమాచార హక్కు చట్టంలో పొందుపరచినవి సమాచారం అందిస్తే తన బ్యాంకు లావాదేవీలలో జరిగిన అక్రమాలు బయటపడతాయనే ఉద్దేశంతో తనకు సమాచారం అందించడం లేదని తెలిపారు. ఇట్టి విషయమై జిల్లా ఉన్నత అధికారులు బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోకపోతే తాను రాష్ట్ర సమాచార హక్కు చట్ట కమిషనర్ కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె, దుబ్బగుంటపల్లి గ్రామాల నుండి సుమారు 30 మంది బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, కొన్నె మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. కొన్నె గ్రామం నుండి వంచ కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్‌గౌడ్, ఉప్పల లింగారెడ్డి, బడేకోల్ బాపురెడ్డి, కర్రె చంద్రయ్య, కర్రె నర్సయ్య, మల్ల ఐలయ్య, దబగుంటపల్లి నుండి కందుల నర్సింహులు, ఇబ్రాయిల్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గుత్తి సిద్దిరాములు, మాజీ సర్పంచ్ ఆనందం, కొప్పొరపు రమేష్‌రెడ్డి, రాజేష్, సందీప్, పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**ప్రజాపక్షం/జఫర్గడ్:** వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వలె పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వడ్డెగూడెం, జఫర్గడ్‌తోపాటు తీగారం, కూనూరు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హస్తం గూటికి చేరుతున్నారని భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలన్నారు. బీజేపికి గుణపాఠం చెప్పాలని కోరారు. జఫర్గడ్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకి మెజార్టీ ఇస్తే సీఎం దగ్గరి నుండి కొట్లాడి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల్ల మోహన్, మంచాల అనిల్, కుల్ల రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ అనిల్, రాజు, పాల్గొన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వేసవికాలం కావడంతో ఎండ తాపానికి మండల కేంద్రంలోని ప్రజల దాహార్తిని తీర్చడానికి బస్టాండ్ ఆవరణలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, నూకల రమేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించి చల్లటి నీరు, మజ్జిగ నిమ్మరసం అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలం తగ్గేంత వరకు నిర్విరామంగా ప్రతి రోజు పరిశుభ్రమైన చల్లని నీటిని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మెంబర్ గణేష్, గ్రామ పెద్దలు, ప్రయాణికులు పాల్గొనడం జరిగింది.

## కెసిఆర్‌ని నమ్మించి మోసంచేసిన కడియం శ్రీహరి




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మాజీ సీఎం కేసీఆర్‌ను నమ్మించి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఉన్నత పదువులను అనుభవించి ప్రభుత్వం మరాగానే కన్నతల్లిలా ఆదరించిన బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజకీయ సమాధి చేయడమే అంతిమ లక్ష్యం అని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని కుర్చపల్లి, గోవర్ధనగిరి, కంచనపల్లి, గబ్బెట, కోడూరు, బానాజిపేట, శ్రీమన్నారాయణపురం, నిడిగొండ, ఇబ్రహీంపురం, మాదారం, ఖిలాసాపురం, మేకలగట్టు, ఎంబీ తండ, జాఫర్‌గుడెం, అశ్వరావుపల్లి, రఘునాథపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గంలోని దళితులంతా లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌కు ఓటేసి కడియం కావ్యకు డిపాజిట్ రాకుండా చేసి కడియం శ్రీహరికి రాజకీయ సమాది కడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ నాయకులు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, మడ్లపల్లి సునీత, దోనికెల రమాదేవి, మండల నాయకులు ముసిపట్ల విజయ్, తిప్పారపు మమత, తిప్పారపు రమ్య, దుబ్బాక హరీష్‌గౌడ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**ప్రజాపక్షం/కొడకండ్ల:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యని అధిక మెజార్టీతో గెలిపించాలని పాకాల గ్రామ కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు తూడి యుగంధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పాకల గ్రామంలో వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకోసం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్‌నియోజకవర్గ ఇంచార్జి ఝూన్సి రాజేందర్‌రెడ్డిల ఆదేశానుసారం గురువారం కాంగ్రెస్ గ్రామపార్టి అధ్యక్షులు తూడి యుగంధర్‌రెడ్డి ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఠాగూర్ శోభరాణి, తూడి అనూష, సోషల్ మీడియా కో ఆర్డినేటర్, ఎస్ఎస్ఎల్ అద్యక్షుడు ఏడెల్లి మహేష్, యూత్ అద్యక్షులు నారెడ్డి అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల శ్రీలేఖ, వార్డు సభ్యులు గంగాధర్ సత్తయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టి కార్యదర్శి మాదారపు ఎల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు పరేపాటి సమ్మయ్య, యాదవ సంఘం ఉపాధ్యక్షుడు పురుగుల నరేష్, కాంగ్రెస్ నాయకులు గంగాధర్ ఎల్లయ్య, బాకి మధుసూధన్, రేకుల వెంకటరెడ్డి, గాజుల ప్రతాప్, గాజుల సుజాత, బుర్కా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు ంకట్ర్యాల గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గురువారం గడపగడపకు వెళ్లి బొట్టు పెట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేసిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని నేతలు విజ్ఞప్తి చేశారు. ఎంపీ ఎన్నికల్లో కడియం కావ్యాను గెలిపించాలని కోరారు.అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సౌజన్యంతో అభివృద్ధి చేయనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్,బండారి సతీష్, గుజ్జ రవీందర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి రవీందర్,ఎలికట్టే రాజు ముత్యాల కొమ్మాలు, తటికాయల కుమార్,,చెంగల సునీత, కట్ట వెంకటయ్య సహా కార్యకర్తలు మల్లేష్ , సమ్మయ్య,సులోచన, మల్లికామభ, వెంకటమ్మ, రజిత, దయాకర్ పాల్గోన్నారు.

## వాగ్దానాతపై భారీ ప్రచారం



**ప్రజాపక్షం/రాయపర్తి:** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని రాగన్న గూడెం గ్రామంలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపుకై కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన గ్యారెంటీలు, రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయాలు, వరంగల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు వాగ్దానాల పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ కృష్ణా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ లక్ష్మీనారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు ఉగా మునిత, గ్రామ పార్టీ అధ్యక్షులు పూలుగు రజిని శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, బుచ్చిరెడ్డి, యాకయ్య, వార్డు సభ్యులు, బూత్ కన్వీనర్లు, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి మిగిలింది ఇంకా రెండు రోజులే..!

**ప్రజాపక్షం/దుబ్బాక:** పార్లమెంట్ ఎన్నికల పోరు చివరి అంకానికి చేరుకుంది. ప్రచారపర్వం ముగింపునకు ఇంకా రెండు రోజులే ఉండటంతో ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు తమ కార్యకర్తలతో కార్నర్ మీటింగ్ , ఆయా వార్డుల ప్రజలతో విస్తృత స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నారు. గడియ తీరిక లేకుండా పల్లెలు, పట్టణాల్లో సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఇంటింటా కరపత్రాల పంపిణీ చేపడుతున్నారు. అలాగే పోలింగ్ బూత్ వారీగా సమావేశాలు,ఆత్మీయ సమ్మేళనాలు పెట్టేస్తున్నారు. ఉదయం పల్లెల్లో సాయంత్రం పట్టణాల్లో మకాం వేసి సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరో రెండు రోజులు గడువు మాత్రమే ఉండటంతో ప్రచార పర్వాన్ని పదునెక్కిస్తున్నారు. ఓటర్ల మనసును గెలుచుకునేందుకు అవసరమైన చివరి అవకాశాలను వినియోగించుకుంటున్నారు. ఎ వర్గాన్ని విస్మరించకుండా అందరిని కలుస్తూ వ్యూహాత్మకమగా వ్యవహరిస్తున్నారు.

**పెరుగుతున్న చేరికలు**

కొన్నాళ్లుగా చప్పగా సాగిన ప్రచారం ఒక్క సారి ఊపందుకుంది. భారీ సభలు ముఖ్యనేతల రాకతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. పార్టీలో చేరాలంటూ ద్వితియశ్రేణి నాయకుల ఇంటికి వెళ్లి మంతనాలు చేస్తున్నారు. పోన్లలో సంప్రదింపులు చేస్తున్నారు. వారి కోసం గాలం వేస్తున్నారు. తమ పార్టీల వైపు తిప్పుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల ఖర్చుల విషయంలో ఏ మాత్రం వెనుకంజ వేయడం లేదు.

**సామాజిక వర్గాల ఓట్ల కోసం..**

ఈ సారి జరిగే ఎంపీ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు నాయకులు సామాజిక వర్గాలపై దృష్టి సారించారు. ఇందుకు ప్రత్యర్థి పార్టీలకు దీటుగా వీలైనన్నీ ఎక్కువ ఓట్లను కొల్లగొట్టే ప్రణాళిక రూపొందిస్తున్నారు. గెలిచాక తప్పకుండా సాయం చేస్తామని హామిలిస్తూ గుంప గుత్త ఓట్లు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**అన్ని పార్టీలకు అగ్ని పరీక్షే...**

దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ నియోజక వర్గాలకు చెందిన ఓట్లు ఎంపీ అభ్యర్థి గెలుపు ఓటములకు కీలకంగా మారనున్న దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయా ఇంచార్జీలు, రాష్ట్ర మంత్రి సురేఖ సిద్దిపేట జిల్లాలోని ఆయా మండలాల్లో కార్యకర్తలతో విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నారు. దుబ్బాక నియోజకవర్గంలో పోటపోటీగా కాంగ్రెస్ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆయా పార్టీలో చేరికలపై దృష్టి సారిస్తున్నారు. కులాల వారీగా మీటింగులు పెట్టి ఓట్లు రాబట్టే ప్రయత్నాలు చేయడంలో బిజీగా మారారు. తమ తమ క్యాడర్ పార్టీపై ఉన్న అభిమానాన్ని కూడగట్టుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా ఓట్లు మూడు పార్టీల నాయకులకు అగ్ని పరీక్షగా మారనున్నాయి.

## కెసిఆర్‌కు ఘన స్వాగతం




**ప్రజాపక్షం/కొండపాక:** పార్లమెంట్ ఎన్నికల బస్సు యాత్ర ప్రచారంలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రం నుండి కరీంనగర్‌కు బయలుదేరగా కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, మాజీ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య ఆధ్వర్యంలో దుద్దెడ మెయిన్ రోడ్డు పైన ఒక నిమిషం కేసీఆర్ కాన్వాయ్‌ను ఆపి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్, అనంతల ప్రశాంత్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదిపాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలోకి వలసల జోరు

**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలోని దుద్దెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీఎస్పీ పార్టీల నుండి జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు దుద్దెడ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డ్ మెంబర్ కొమ్ము స్వామి, బిఎస్పీ నాయకుడు మండల ప్రెసిడెంట్ కొమ్ము లక్ష్మణ్, చినర్సు కర్ణాకర్, బాకీ రవి, పల్లె స్వామి, నర్సింలు, అరుణ్, కర్ణాకర్, సాయి, రాజు, బాలకృష్ణ, నాగరాజు,నగేష్, కృష్ణ తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ వెంకటేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం, చీకటాయపాలెం, తొర్రూరు పట్టణాలలో ఏర్పాటు చేసిన గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంటేనే బిఆర్ఎస్ పార్టీ అని, బిఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ పార్టీ అని ప్రజలకు తెలుసునని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని, ఈపది సంవత్సరాలలో దేశంలోనే అగ్రగామిగా ఎదిగిందన్నారు.ఈసమావేశంలో జెడ్‌పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, డాక్టర్ సోమేశ్వర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ సర్పంచ్‌లు తమ్మెర వీరభద్రారావు, కడెం యాకయ్య, నలమాస ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నతండ్రిని కిరాతకంగా చంపిన కొడుకు



**ప్రజాపక్షం/దుబ్బాక:** తాగుడుకు బానిసైన ఓ కొడుకు కని పెంచిన తండ్రినే కడతేర్చిన ఘటన దౌల్తాబాద్ మండల పరిధిలోని హైమద్ నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పఠాన్ ఫారూఖ్(35) తాగుడుకు బానిసై తల్లి దండ్రులను తాగేందుకు డబ్బు ఇవ్వాలని నిత్యం వేధించేవాడు.ఈ క్రమంలోనే బుధవారం రాత్రి ఫారుక్ తాగేందుకు డబ్బులు ఇవ్వమని వేధించడం మొదలు పెట్టాడు. అందుకు తండ్రి కోపంతో నిరాకరించగా వాగ్వాదానికి దిగాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన ఫారుఖ్ కత్తితో పొడిచాడు. తీవ్రగాయం కావడంతో ఫారుక్ తండ్రి వలీఖాన్(60) అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు. వలి ఖాన్ మృతదేహాన్ని పంచనామ నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## పేదింటి బిడ్డ నీలం మధును గెలిపించండి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** నీరు పేద కుటుంబం నుండి అంచలంచేలుగా రాజకీయంగా ఎదుగుతున్న పేదింటి బిడ్డా నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని జగదేవ్‌పూర్ ఎంపిపి అధ్యక్షులు బాలేషం గౌడ్ కోరారు. గురువారం మండలంలోని మాందాపూర్, పలుగుగడ్డ గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డితో కలిసి మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగా ప్యాకెట్లను అందజేశారు. ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఎ లోకి మార్చేందుకు సిఎం రేవంత్‌రెడ్డి కృతనిచ్ఛయంతో ఉన్నారని, ఈ ఎన్నికల తర్వాత ముదిరాజ్‌ల చిరకాల వాంఛ తీరే సమయం అతి దగ్గర్లోనే ఉందన్నారు. మెదక్ పార్లమెంటు స్థానం నుండి నీలం మధు గెలుపు ఖాయమైందని, భారీ మేజార్టీ దిశగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్, వెంకటేశం, మాజీ సర్పంచ్ భిక్షపతి, పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, నాయకులు యాదగిరి, శ్రీకాంత్, రాములు, ఐలయ్య, ఎల్లేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 17నుండి ప్రారంభం కానున్న వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు....

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల పరిది లోని దొంతి గ్రామంలో కొలువైన శ్రీవేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయని ఆలయ ప్రధాన పూజారి వేణుగోపాల కృష్ణశర్మ గురువారం తెలిపడం జరిగినది. ఈనెల 17న శుక్రవారం ఉదయం విష్వక్షేనపూజ, పుణ్యాహావచనము, కంకణ దారణము, సాయంత్రం పుట్టబంగారం, అగ్ని ప్రతిష్ట,18న శనివారం హోమం, బలిహారం, ధ్వజారోహనం, ఊరేగింపు, స్వామివారి తిరుకళ్యాణం, గరుడబలి, బేరిపూజ, దేవతాహ్వానం,19న ఆదివారం హోమం, బలిహారం, శ్రీదేవి భూదేవి సహిత శ్రీవేణుగోపాలస్వామి పల్లకిసేవ, హోమం, బలిహారం,20న హోమం, బలిహారం, శ్రీవామనవతార పల్లకిసేవ, హోమం, బలిహారం,21న మంగళవారం హోమం, బలిహారంతో పాటు సాయంత్రం శ్రీరామనావతార పల్లకిసేవ, హోమం, బలిహారం, ఈనెల 22న బుధవారం హోమం, బలిహారం, శ్రీలక్ష్మీనర్సింహావతార పల్లకిసేవ, హోమం, బలిహారం, ఈనెల 23న గురువారం హోమం, బలిహారం, మధ్యాహ్నం దిష్టికుంబాలు, శ్రీవేణుగోపాలస్వామి గరుడ రథ సేవ, సాయంత్రం హోమం, బలిహారం, లక్కరథం, 24న శుక్రవారం హోమం, బలిహారం, సాయంత్రం స్వామివారి పొన్నసేవ, హోమం, బలిహారం, ఈనెల 25న శనివారం హోమం, బలిహారం, మోహినిఅవతార పల్లకిసేవ, హోమం, బలిహారం, 26న ఆదివారం తెల్లవారుజామున స్వామివారి దేవాలయం నుండి రథం వద్దకు శ్రీవేణుగోపాలస్వామి వారి ఊరేగింపు, రథోత్సవం (జాతర ) అనంతరం దేవాలయానికి స్వామివారి తిరుగు ఊరేగింపు,27న సోమవారం ఉదయం నాగవెల్లి, చక్రస్నానం, పూర్ణాహుతితో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు పరిసమాప్తమవుతాయని వేణుగోపాల కృష్ణశర్మ తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు జిల్లాలోని స్వామివారి భక్తులందరు అధిక సంఖ్యలో హాజరై వేణుగోపాలస్వామి అనుగ్రహం పొందాలని ఆయన సూచించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** దేశంలో ఇందిరమ్మ రాజ్యం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీయోనని జనగామ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. జనగామ డిసిసిఅధ్యక్షులు మరియు నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ధూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో పార్లమేంట్ ఎన్నికల్లో కాగ్రెస్ పార్టీ గెలుపుకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామి పని వద్దకు వేళ్లి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కూలీలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ... పార్లమేంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని, భవనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి బారీ మోజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర గంగాధర్, పార్టీ గ్రామశాఖ అధక్షులు సాగర్, నాయకులు అంజనేయులు, వెంకటేష్, కనుకాంబరం, సీపీఐ ధూల్మిట్ట కన్వీనర్ వలబోజు నర్సింహాచారి, గ్రామ కార్యకర్తలుపాల్గోంన్నారు.

## నేటి వామపక్షాల ఉమ్మడి సభను జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** నేడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును కాంక్షిస్తూ సీపిఐ, సీపిఎం పార్టీల ఆద్వర్యంలో నిర్వహించే ఉమ్మడి సభను జయప్రదం చేయాలని సీపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని వెనుక్కి తీసుకపోయిందని, రాజ్యాంగ వ్యవస్థలను నీరుగార్చి, పౌర హక్కులను కాలరాసిందన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని, కార్మిక రంగాన్ని చిధిలం చేసి, అంబానీ, ఆదానీలకు దేశాన్ని తాకట్టు పెడుతుందన్నారు. ఈసమావేశంలో వోమ బిక్షపతి, ఎండి యాకూబ్, దొనుక దర్గయ్య, బందు మహేందర్, జమ్ముల శ్రీను, సాంబయ్య, యాకయ్య, సోమిరెడ్డి, మంగలపల్లి మల్లయ్య, గణపురం లక్ష్మణ్, ప్రభాకర్, వీరన్న, శ్యాంసుందర్, క్రాంతి కుమార్, పాల్గొన్నారు.

## ఓటు ద్వారానే ప్రజాస్వామ్య మనుగడ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఓటు ద్వారానే ప్రజాస్వామ్యం మనుగడ సాధిస్తుందని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 15 వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధి 106 వరంగల్ తూర్పు నియోజకవర్గానికి సంబంధించిన స్వీప్ 2024 అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం బల్దియా పరిధి 14వ డివిజన్ ఎనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారి సహకారంతో రైతులు అడ్తి వ్యాపారులు గుమస్తాలు, దడ్వాయిలకు ఓటు చైతన్యంపై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో పోలింగ్ శాతం తక్కువగా ఉండడం ఆందోళనకరం అని 5 సంవత్సరాలకు ఒకసారి నాయకులను ఎన్నుకునే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని పోలింగ్ శాతం పెంచాల్సిన అవసరం ఉందని, అందుకు ఓటు ప్రధాన ఆయుధం అని అన్నదాతలుగా భావించబడే రైతులు వారు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా మన ఇరుగుపొరుగు వారిని చైతన్య పరిచి ఓటింగ్‌లో భాగస్వాములను చేసి పోలింగ్‌శాతం పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిడి ప్రసాదరావు, మార్కెట్ కార్యదర్శి జి రెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గ నోడల్ అధికారి కోల రాజేష్‌కుమార్, దివ్యాంగుల పిడబ్ల్యూడి నోడల్ అధికారి సత్యవాణి, పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు ఘనస్వాగతం పలికిన గులాబీ శ్రేణులు



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ వెళ్తున్న బిఆర్ఎస్ అధినేత, గులాబీ దళపతి కెసిఆర్ సిద్దిపేట జిలా రంగధాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రత్యేక బస్సులో వెళ్తున్న గులాబీ బాస్ కెసిఆర్‌కు రంగధాంపల్లి చౌరస్తా గుండ కరీంనగర్ కు వెళ్తుండటంతో సిద్దిపేట బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు గులాబీ జెండాలతో తరలివచ్చి జై తెలంగాణ నినాదాలు చేశారు. కెసిఆర్ ప్రత్యేకబస్సు రంగధాంపల్లి చౌరస్తాకు చేరుకోగానే మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. జై తెలంగాణ, జై కెసిఆర్ నినాదాలతో ఆ ప్రాంతమంత మార్మోగిపోయింది. కెసిఆర్ ప్రత్యేక వాహనం రాగానే మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు,సంపత్‌రెడ్డి, చిన్నా, కౌన్సిలర్లు కెసిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. బిఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు బస్సు నుండి అభివాదం చేశారు. బిఆర్ఎస్ మైనార్టీ నేత ఇర్షాద్‌హుస్సేన్ బస్సులోనికి వెళ్లి కెసిఆర్ భుజానికి జమాతె ఇమామ్ (దట్టి)ని కట్టారు. జై తెలంగాణ,జై కెసిఆర్ అని నినాదాలు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ది సాధ్యం...

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా ఉమ్మడి మద్దూరు ధూల్మిట్ట మండలాల నుండి పలువురు నాయకులు జనగామ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరినవారిలో బోయిని యాదగిరి, ఎనగందుల రాములు, చెట్కూరి సచిన్, శ్రీనివాస్, గడ్డం సంజీవరెడ్డితో పాటుగా పలువురు నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిడి జీవన్ రెడ్డి, ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాల పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు గెలుపు ఖాయం..



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌: మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని టిపిసిసి సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపు ఉన్నారని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రైతులు, పేదల కడుపుకొట్టిన వెంకట్రామిరెడ్డికి ఓట్లు అడిగే అర్హత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద పాండు, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఫయాజ్, సలీం పాల్గొన్నారు.

## నీటి గుంతలో పడి వ్యక్తి మృతి..



ప్రజాపక్షం/శివ్వంపేట: ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చేందిన సంఘటన మండలంలోని పోతులబోగూడ గ్రామంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొల్చేల్మె పోచయ్య (64) వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజుమాదిరిగానే ఈనెల 8న పొలం వద్దకు వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన పోచయ్య రాత్రి కూడ ఇంటికి తిరిగి రాలేదు. అందరిలో కలుపుగోలుగా ఉండే కొల్చేల్మె పోచయ్య మృతితో పోతులబోగూడ గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి. మృతుడు పోచయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## అగ్నికి ఆహుతైన హరితహారం మొక్కలు





ప్రజాపక్షం/నెక్కొండః అవగాహన లోపం బాధ్యత మరిచి రైతులు పంట చేలల్లో మంటలు పెట్టడంతో రోడ్డు పక్కన ఉన్న హరితహారంలో ఏపుగా ఎదిగిన వృక్షాలు మంటల్లో మాడిపోతున్నాయి. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని మెజార్టీ గ్రామాలలో రోడ్డు ప్రక్క రైతులు పంట చేలల్లో మంటలు పెట్టడంతో ఆ మంటలు వ్యాపించి రోడ్డు పక్కన కోట్ల రూపాయల ప్రభుత్వం ఖర్చు పెట్టి పెట్టిన హరితహారం వృక్షాలు మంటల్లో కాలిపోతున్నాయి. అలాగే రోడ్డు పక్క నుండి మిషన్ భగీరథ పైపులు వెళ్తున్నాయి. అవి సైతం ప్రమాదపుటంచుల్లో ఉన్నాయి. రైతులకు వ్యవసాయశాఖ అధకిఆరులు ఎన్నిమార్లు చెప్పినా వారి మాటను పెడచెవిన పెట్టిన కొందరు రైతులు వేసవికాలంలో పంట చేలల్లో పత్తి పీకేసిన మొక్కలు, మొక్కజొన్న చొప్ప, ఇతరత్ర పంటలను మంటలు పెట్టి కాల్చడంతో భూముల్లో మట్టి కింద వ్యవసాయానికి ఉపయోగపడే మేలు చేసే క్రిమి కీటకాలు మరణిస్తున్నాయి. దీనిలో పంటలకు కొత్త రకమైన వైరస్‌లతో రైతు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని చవి చూస్తున్నాఎండ తీవ్రతను తట్టుకోలేక ఇళ్లల్లోనే ఉంటున్నారు. సాయంత్రం ఏడు గంటల అనంతరం వారి పనుల కోసం బయలుదేరుతున్న సమయంలో రోడ్డు ప్రక్కన విపరీతమైన మంటలు, గాలితో పొగ, నిప్పు రవ్వలు రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులపై పడుతున్నాయి. దీనితో ప్రాణాలు బిక్కుబిక్కుమంటు వాహనదారులు రోడ్లపై వెళ్తున్నారు.

## బిజెపితో పోరాడినందుకే వల్లనే కవితను జైలుకు పంపారు



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : బిజెపితో బిఆర్ఎస్ పోరాడటం వల్లనే కెసిఆర్ కూతురు కవిత జైలుకు వెళ్లిందని.. బిజెపితో మేము కలిసివుంటే కవిత అరెస్టు అయేవారా అని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి బిజెపితో ములాఖత్ అయి బిఆర్ఎస్ లేకుండ చేయాలని చూస్తున్నారన్నారు. ఈనెల 13 తర్వాత కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎవ్వరు మీకు అందుబాటులో ఉండరని ..మళ్లీ మీకు ఎల్లప్పుడు అందుబాటులోఉండేది బిఆర్ఎస్ నాయకులే అని హరీష్‌రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండ భూదేవి గార్డెన్‌లో జరిగిన ముస్లీం, మైనార్టీల సమావేశానికి మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో రెండు, మూడు ఉన్న రెసిడెన్సియల్ స్కూల్స్ 204కు పెంచిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. హిందూ, ముస్లీంలు రెండు కళ్లు లాగ పనిచేస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ పదేళ్ల కాలంలో కర్ఫ్యూలు, అల్లర్లు లేవన్నారు. సచార్ కమిటి కాంగ్రెస్ ఎందుకు అమలు చేయటం లేదన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి చదువుకున్న వ్యక్తి ,ఐఎఎస్ అధికారి, ప్రజలకు సేవ మంచి సేవ చేసిన వ్యక్తి అన్నారు. సిద్దిపేటలో ఎంపి, ఎంఎల్‌ఏ ఒకే పార్టీకి చెందినవారు ఉంటే ప్రజలకు మరింత సేవ చేయగలుగుతామన్నారు. తెలంగాణ ప్రజలకు గులాబీ జెండా, కెసిఆరే అండా అని హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో ఎంఎల్‌సి ఫారుక్‌హుస్సేన్, నాయకులు అత్తర్‌పటేల్, వజిరోద్దీన్, ఫక్రుద్దీన్,ఫయాజ్ద్దీన్,జమ్ము, చిన్నా, భూపేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే... గజ్వేల్ నియోజకవర్గం ఆదర్శం



ప్రజాపక్షం/గజ్వేల్: గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి కేసిఆర్ ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రంలోని ఆదర్శంగా నిలిపినట్లు జడ్పిటిసి బాలు యాదవ్ పేర్కొన్నారు. గురువారం వర్గల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా శ్రమించిన ఆయన పేద ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు కేసీఆర్ ప్రాధాన్యత ఇచ్చి నిధులు వెచ్చించగా, నియోజకవర్గ అభివృద్ధిలో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి పాత్ర ఎంతో ఉన్నట్లు తెలిపారు. విద్యావంతుడు, నిస్వార్ధపరుడైన వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తే గజ్వేల్ అభివృద్ధి మరింత సాధ్యపడుతుందని ఆన్నారు. ఆయితే గజ్వేల్ ప్రాంతంలో అటవీ కళాశాల, యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు జిల్లా ఆసుపత్రి, మహతి ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎడ్యుకేషన్ హబ్, మాతా శిశు ఆసుపత్రి, పాండవుల చెరువు సుందరీకరణ, రోడ్ల విస్తరణ, సమీకృత ప్రభుత్వ భవన సముదాయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు నిర్మాణం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల ఏర్పాటు తదితర ఎన్నో అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించడం ద్వారా రూ 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు, పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం, ఫంక్షన్ హాల్స్ నిర్మాణం, నిరుద్యోగులకు వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ, ఆరోగ్య భీమా తదితర అమలు చేయనున్నట్లు వివరించారు.

## దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలు అమలు చేయాలి



ప్రజాపక్షం/కౌడిపల్లి : అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మంగళవారం రోజు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ధర్మసాగర్ పాంపల్లి బురుగడ్డ కంచనపల్లి సదాశివ పల్లి రైలాపూర్ గ్రామాలలో గురువారం రోజు మెదక్ టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపుకు గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. గ్రామాలలో ఎప్పటినుంచే రామ మందిరాలు నిర్మాణం చేపట్టుకొని ప్రతి ఒక్కరము ఆ రాముని ప్రార్థించడం జరుగుతుందని, రాముడు మన అందరి దేవుడని ఆ దేవుని మీద రాజకీయం చేసి ఓట్ల లబ్ధి పొందాలని చూడడం ఎంతవరకు సమంజసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి నరసింహ స్వామి దేవాలయం అద్భుతంగా నిర్మాణం చేయడం జరిగిందని, అలాంటి ప్రచారం ఎప్పుడైనా బీఆర్ఎస్ పార్టీ చేయలేదని గుర్తు చేశారు గ్రామాలలో మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రైతులకు 24 గంటల కరెంటు రైతు బంధు బీమా, కేసీఆర్ కిట్టు వృద్ధులకు వితంతువులకు 2000 రూపాయల పింఛను వికలాంగులకు 4000 రూపాయలుఇలాంటి మరెన్నో మహోతరమైన కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచిపోయారని, ఎప్పటికైనా ప్రజలు గ్రహించి ఎంపీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి వెంకటరామిరెడ్డిని పార్లమెంట్కు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి మాజీ చైర్మన్ చీలుముల దుర్గారెడ్డి, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, పార్టీ అధ్యక్షులు రామ గౌడ్, నాయకులు మాజీ ఎంపీపీ రుద్రప్ప, కాంతారావు, నై కోటి లింగం, అమర్ సింగ్ భుజంపేట్ మాజీ ఎంపీటీసీ పట్లోళ్ల శ్రీనివాస్, ఎంపీటీసీలు శివయ్య, ప్రవీణ్, బాన్సువాడ మహిపాల్ రెడ్డి, రైలాపూర్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి రామ్ రెడ్డి, వివిఎస్‌ఎల్ఆర్ యువసేన మండల అధ్యక్షులు మహబూబ్, సోషల్ మీడియా కన్వీనర్ ప్రతాప్ గౌడ్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్ కార్యకర్తలు ) పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాపక్షం/కౌడిపల్లి: మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, చిలుముల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నర్సాపూర్ రాహుల్ గాంధీ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిన్నం రెడ్డి, చిలీముల నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ శివాంజనేయులు, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బురిగారి రఘు, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, కార్యదర్శి చర్ల శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కురుమశేకులు పద్మ కిష్టయ్య,నర్సింగరావు, వీరయ్య, నరహరి, లింగం గౌడ్, తిమ్మాపురం పోచయ్య, పాల్గొన్నారు.

## తప్పడు ప్రచారాలను నమ్ముకున్నది బిజెపి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః బిజెపి తప్పుడు ప్రచారాలను నమ్ముకున్నదని, షెక్ వీడియోలను ఫేక్ వార్తలను సృష్టిస్తున్నదని,నాలుగు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నియోజకవర్గ ప్రజలకు మనవి చేశారు. మెదక్ లోకసభ నియోజకవర్గంలో బిజెపి నుంచి పోటీ చేస్తున్న రఘునందన్‌రావు ఫెక్ ప్రచారం చేయడంలో దిట్ట, తప్పుడు ప్రచారంచేయడంలో సానుభూతి నాటకం పండించిడం రఘునందన్‌రావు వెననతో పెట్టిన విద్య అన్నారు. ఓటర్లను గందరగోళానికి గురి చేయడానికి దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎన్ని షెక్ ప్రచారాలు చేశారో మనం కళ్లారాచూసామన్నారు. ఇప్పుడు కూడా అయన షేక్ వీడియోలు, ఫేక్ వార్తలు, సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తప్పుడు ప్రచారలాలను నమ్మవద్దని ,సానుభూతి కోసం ఆడే నాటకాలను తిప్పికొట్టాలని ప్రజలను కోరుతున్నామన్నారు. పేరున్న టీవి ఛానళ్ల లోగోలను వాడుకుంటే ఆ టీవీల్లో ప్రసారం అవుతున్నట్లు భ్రమ కల్పించే వీడియోలను కూడా వ్యాప్తి చేయడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు మాకు సమాచారం అందింది. బీఆర్ఎస్ కార్యకర్తలు, కూడా పేక్ ప్రచారం ఎప్పటికప్పుడు మాకు సమాచారం ఇవ్వాలని ఎక్కడికక్కడ పిర్యాదులు చేయాలని, బీఆర్ఎస్ నాయకులు ఫేక్ వీడియోలు ఫేక్ వార్తలను ఎక్కడికక్కడ ఖండించాలని కోరుతున్నామన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాజ్యాంగాన్ని రక్షిస్తుంది

**ప్రజాపక్షం/నర్సంపేట:** కేంద్రంలో బిజెపి వస్తే భవిష్యత్తు ఉండదని, కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే రాజ్యాంగాన్ని రక్షించడం జరుగుతుందని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలో నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పెండెం రామానంద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ మరోమారు అధికారంలోకి వస్తే దేశంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు భవిష్యత్తు ఉండదని, అలాగే దళితులకు, గిరిజనులకు, బిసిలకు రాజ్యాంగం ద్వారా దక్కాల్సిన హక్కులు దక్కకుండా పోయే ప్రమాదముందన్నారు. బిజెపి ఎప్పుడు 400 సీట్లు వస్తాయా రాజ్యాంగాన్ని ఎప్పుడు మార్చి రిజర్వేషన్లు రద్దు చేద్దామని చూస్తుందన్నారు.బిజెపికి ఓటు వేస్తే మన గొంతు మనమే కోసుకున్నట్లేనన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించి భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవాలని ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పొరపాటును ఓటు వస్తే చెత్త బుట్టలో వేసినట్టేనన్నాని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ప్రజల నిర్ణయాలకు అనుగుణంగా ప్రజాపాలన అందిస్తుందన్నారు. కాగా 22వ వార్డులో కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటిని ప్రచారాన్ని మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు వేముల సారంగంగౌడ్, కార్యదర్శి నాంపెల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దండెం రతన్‌కుమార్, ఎన్ఎస్ఈఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్‌కుమార్, బిసి సెల్ పట్టణ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, యువజన నాయకులు దేశిసాయి పటేల్, కోయ శ్రీనివాస్, తోగరు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ వరంగల్ పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమని ఖానాపురం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ముస్తఫా అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు రంగు కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి ముమ్మర ప్రచారం నిర్వహించాలని రంగుకుమార్ అన్నారు.

## మేస్త్రి గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మేస్త్రి గ్రామ నూతన కమిటీ ఎన్నికను గురువారం మండల కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది. కమిటీ గౌరవ అద్యక్షులుగా కూట్టి భీమయ్య, అధ్యక్షులుగా ప్యాట నరేష్ (పాల సెంటర్), ఉపాధ్యక్షులుగా జాగిల్లాపురం ఉప్పలయ్య, ఎండీ గౌస్, కార్యదర్శిగా గట్టగల్ల సురేష్, కోశాధికారిగా ఆకుల లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా ప్యాట చిన్నరాజు, కార్యవర్గ సభ్యులుగా బోయిని ఉప్పలయ్య, గట్టగల్ల బంగారి, బండ వీరస్వామి, కడకంచి రాములు, ప్యాట పెద్దరాజులను ఎన్నుకోవడం జరిగింది.

## కాంగ్రెస్‌లోకి వలసల పరంపర



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** కాంగ్రెస్ పార్టీలోకి జగదేవ్‌పూర్ మండలంలోని అయా గ్రామాల నుండి బిఆర్ఎస్ కార్యకర్తల వలసలు పెద్ద ఎత్తున కొసాగుతూనే ఉన్నాయి. పార్టీ నేతలతో ఉన్న వర్గ విభేదాలతో కింది స్థాయి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇందులో భాగంగానే గురువారం మండలంలోని వట్టిపల్లి గ్రామం నుండి గజ్వేల్ మాజీ ఎంఎల్ఏ నర్సారెడ్డి సమక్షంలో 30 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించగా, నీలం మధు గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కార్మికుల అభివృద్ధి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** బిఆర్ఎస్, బిజెపి పార్టీల తోనే సింగరేణి నిర్వీర్యం అయిందని, కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటీకే 6 ఇంక్లైన్ లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బాయిబాట కార్యక్రమంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ, మే 13వ న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను చెయ్యి గుర్తు పై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ 10 సంవత్సరాలు అధికారంలో వుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సింగరేణికి బొగ్గు బ్లాక్ లను కేటాయించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కార్మికులకు ఆదాయ పన్ను రద్దుకు కృషి చేస్తామని వివరించారు. బిజెపి గత బిఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణకు అన్యాయం చేశాయని తెలంగాణకు రావలసిన ఐటిఐఆర్ ప్రాజెక్టును రద్దు చేసిందని, కాజిపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మోడీ గుజరాత్ కు తీసుకువెళ్లాడని, బయ్యారం ఉక్కు కర్మాగారం వూసే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే కేందంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, ఏఐటీయూసీ, ఐఎన్‌టియుసి బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ సునామీలో బిఆర్ఎస్ కొట్టుకుపోయింది



**ప్రజాపక్షం/వేలేరు:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రానికి ఏమిఅభివృద్ధి చేయలేదని కాజిపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారంలో స్టీల్ ప్లాంట్,మెడికల్ కాలేజి లాంటివి ఇవ్వక పోవడమేకాకుండా తెలంగాణరాష్ట్రం ఆవిర్భవించాక ఏఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని బిజెపి దేశంలో మత,కుల రాజకీయాలు చేస్తూ విద్వేషపూరిత వాతావరనాన్ని కల్పించి భారత రాజ్యాంగాన్ని మార్చాలనే కుటిల ప్రయత్నం చేస్తూ అంబేద్కర్ విగ్రహాలను కూడా ధ్వంసం చేసే యోచనలో ఉన్నదని అందుకే బిజెపికి ఓటువేయకూడదని అలాగే రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ సునామీకి బిఆర్ఎస్ పార్టీ కొట్టుకు పోయిందని అన్నారు గురువారం వేలేరు మండలంలోని పీచర,వేలేరు తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ మండలఅధ్యక్షుడు కత్తి అధ్యక్షుతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో నాకూతరు కడియం కావ్యను నాలాగే మీకు సేవచేయాలనే ఉద్దేశంతో మీముందుకు వస్తోంది మీఇంటి ఆడపడుచుగా ఆశీర్వదించి ఎంపి అభ్యర్థిగా గెలిపించాలని కోరారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీనుండి అధికసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కార్యక్రమంలో కత్తి సంపత్,మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,ఎంపిపి సమ్మిరెడ్డి,కీర్తి వెంకటేశ్వర్లు,గుజ్జుల రాంగోపాల్‌రెడ్డి,విజయపురి మల్లికార్జున్,బిల్ల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటే సంక్షేమం... సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ



**ప్రజాపక్షం/మహాముత్తారం:** మంథని నియోజకవర్గ ప్రాంతానికి చెందిన క్రిస్టియన్ మైనారిటీ సోదరులతో సమావేశమైన శ్రీపద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ గురువారంకాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ గారికి తమ పూర్తి మద్దతు తెలిపిన క్రిస్టియన్ మైనార్టీ సోదరులు శ్రీ పద ట్రస్ట్ చైర్మన్శ్ శీను బాబు మాట్లాడుతూ వంశీ గెలిచిన తర్వాత పెద్దపల్లి పార్లమెంటులో ఇండస్ట్రియల్ పార్కు నూటికి నూరు శాతం తీసుకువస్తామన్నారు.కులమత బేధాలు లేకుండా మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తు చేస్తున్నామన్నారు. మా మతం భారతదేశం,మీ సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి, తప్పకుండా పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. ఫ్యాక్షనిజంగా మారిన మంథనిని శాంతి నిలయంగా మారుస్తామని శ్రీను బాబు అన్నారు.13 వ తేదీన జరుగబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి గారి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరినారు.పెద్దపల్లి ఎంపి అభ్యర్థి వంశి కృష్ణ మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో నన్ను గెలిపించాలని కోరారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేందంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గంలో యువతీ యువకులకు సుమారుగా 1000 మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కనిపించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ మంత్ నీ ప్రాంత అభివృద్ధికి ఎంతో తోడ్పడుతానని మంథని రాష్ట్రంలోనే దేశంలో మంత్రి నియోజక వర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు.

## ప్రజా సేవకుడు కొప్పల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ప్రజా సేవకుడు కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదే క్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి పిల్ల కొమ్మలు,చెరువు,కుంటల్లో పనులు నిర్వహిస్తున్న కూలీలవద్ద ప్రచారం నిర్వహించారు. నియోజక వర్గంలో పుట్టి పెరిగిన ప్రజా నాయకుడు కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు పెంద్యాల మనోహర్,మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న,మహిళా నాయకురాలు అన్నమనేని అరుణ,టౌన్ అధ్యక్షుడు కూరతోట రాకేష్,కాళేశ్వరం మాజీ దేవస్థానం చైర్మెన్ పోత వెంకట స్వామి,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య,చందు,నాయకులు కారెంగుల బాబు రావు,తడకల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న 5 గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ అంశాలను వివరిస్తూ,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గ్రామంలోని ఇంటింటా ప్రచారంతో పాటు ఇసుక క్వారీలు, ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీమమత నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ, పాల్గొంటున్నారు.

## కాంగ్రెస్ హస్తం...పేదల నేస్తం....

**ప్రజాపక్షం/మొగుళ్ళపల్లి:** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని కాంగ్రెస్ హస్తం...పేదల నేస్తం..... మని భూపాలపల్లి నాయకులు పున్నం చందర్ రావు, మాజీ సర్పంచ్ మోటి ధర్మారావులు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువు వద్ద భూపాలపల్లి ముద్దుబిడ్డ ఆపదలో నేనున్నానని తలుపు తట్టే మన అందరి హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచే భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ కూలీలకు చల్ల పాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ధర్మారావు, పున్నం చందర్ రావులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు, మాజీ ఎంపీటీసీ వనిత పున్నం చందర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, ఎండి రఫీ, బండారి కుమార్ యాదవ్, బండారి విజయ్ కుమార్, పి.ప్రకాష్ రావు,0 కే.ఓదెలు, రత్నాకర్, బి.ఫీల్డ్ అసిస్టెంట్ బండారి రమేష్ లతో పాటు జాతీయ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.